నంబర్ క్లాసిఫికేషన్-1

ఈ సమస్యలు సులువుగా సాధించడానికి పాటించాల్సిన సూచనలు – సలహాలు

- మొదట అన్ని సంఖ్యలలో ఒకట్ల స్థానాన్ని పరిశీలించాలి. దీనివల్ల ఒక సంఖ్య మినహా మిగతావన్నీ సరి సంఖ్యలు లేదా బేసి సంఖ్యలు లేదా '5' గుణిజాలు లేదా 10 గుణిజాలు అని తెలుస్తుంది.
- ఒకట్ల స్థానంలో 0, 2, 4, 6, 8 లలో ఏదో ఒకటి ఉంటే అది సరి సంఖ్య, 1, 3, 5, 7, 9 లలో ఏదో ఒకటి ఉంటే అది బేసి సంఖ్య.

  ఒకట్ల స్థానంలో 0 గానీ 5 గానీ ఉంటే అవి '5' గుణిజాలు, ఒకట్ల స్థానంలో '0' మాత్రమే ఉంటే అవి '10' గుణిజాలు.

  ఇవన్నీ కూడా కేవలం ఒకట్ల స్థానం చూడడం వల్ల తెలుస్తుంది.
- మొదటి స్టెప్‌లో వేరుగా ఉన్న సంఖ్యను గుర్తించలేనపుడు, రెండో స్టెప్‌లో ప్రతి సంఖ్య లోని అంకెల మొత్తం కనుక్కోవాలి.

  దీని ద్వారా ఒక సంఖ్య మినహా మిగతా సంఖ్యలన్నీ 3 చేత గానీ, '9' చేత గానీ భాగించబడతాయో లేదో తెలుస్తుంది. ఒకవేళ ఏ సంఖ్య కూడా 3 చేత గానీ 9 చేత గానీ భాగించబడనప్పుడు, అన్ని సంఖ్యలలో అంకెల మొత్తం సమానంగా ఉండి, ఒక దానిలో మాత్రం వేరుగా ఉండవచ్చు.
- అన్ని ప్రధాన సంఖ్యలు ఇచ్చి, ఒకటి సంయుక్త సంఖ్య ఇవ్వవచ్చు లేదా అన్ని సంయుక్త సంఖ్యలిచ్చి, ఒకటి ప్రధాన సంఖ్య ఇవ్వవచ్చు. కాబట్టి మీరు కనీసం 100 వరకు ప్రధాన సంఖ్యలను తెలుసుకోవాలి.
- అన్ని సంఖ్యలు కచ్చితమైన వర్గ సంఖ్యలు లేదా ఘన సంఖ్యలు ఇచ్చి ఒకటి వేరుగా ఇవ్వవచ్చు. లేదా ఏవైనా కొన్ని సంఖ్యల వర్గాలు లేదా ఘనాలకు అదే సంఖ్య గానీ, మరో స్థిర సంఖ్య గానీ కలపడం లేదా తీసివేస్తూ ఇచ్చి ఒకటి వేరుగా ఇవ్వవచ్చు.
- మీరు కనీసం 35 వరకు వర్గాలు, 11 వరకు ఘనాలు నేర్చుకోవాలి.

కొన్ని ఉదాహరణలు

1. ఎ) 124 బి) 132 సి) 248 డి) 631 ఇ) 596

   సమాధానం (డి)

   631 మినహా మిగతావన్నీ సరి సంఖ్యలు

2. ఎ) 593 బి) 471 సి) 894 డి) 699 ఇ) 347

   సమాధానం (సి)

   894 మినహా మిగతావన్నీ బేసి సంఖ్యలు.

3. ఎ) 575 బి) 497 సి) 370 డి) 685 ఇ) 740

సమాధానం (బి)

497 మినహా మిగతావన్నీ 5 గుణిజాలు

4. ఎ) 80 బి) 90 సి) 35 డి) 40 ఇ) 50

సమాధానం (సి)

35 మినహా మిగతావన్నీ 10 గుణిజాలు.

5. ఎ) 25 బి) 35 సి) 36 డి) 49 ఇ) 81

సమాధానం (బి)

35 మినహా మిగతావన్నీ కచ్చితమైన వర్గాలు

6. ఎ) 512 బి) 729 సి) 343 డి) 216 ఇ) 464

సమాధానం (ఇ)

464 మినహా మిగతావన్నీ కచ్చితమైన ఘనాలు

7. ఎ) 12 బి) 20 సి) 30 డి) 42 ఇ) 52

సమాధానం (ఇ)

52 మినహా మిగతావన్నీ కొన్ని సంఖ్యల వర్గాలకు అవే సంఖ్యలు కలిపారు.

$3^2 + 3 = 9 + 3 = 12$

$4^2 + 4 = 16 + 4 = 20$

$5^2 + 5 = 25 + 5 = 30$

$6^2 + 6 = 36 + 6 = 42$

5^2 ను ఈ విధంగా రాయలేం

8. ఎ) 16 బి) 26 సి) 37 డి) 50 ఇ) 65

సమాధానం (ఎ)

16 మినహా మిగతావన్నీ కొన్ని సంఖ్యల వర్గాలకు ఒక స్థిర సంఖ్య '1' కలిపారు.

$5^2 + 1 = 25 + 1 = 26$

$6^2 + 1 = 36 + 1 = 37$

$7^2 + 1 = 49 + 1 = 50$

$8^2 + 1 = 64 + 1 = 65$

16 ను ఈ విధంగా రాయలేం

9. ఎ) 119 బి) 223 సి) 254 డి) 402 ఇ) 194

సమాధానం (డి)

402 మినహా మిగతా సంఖ్యలన్నీ, కొన్ని సంఖ్యల వర్గాల నుంచి ఒక స్థిర సంఖ్య '2' ను తీసివేయడం ద్వారా వచ్చాయి.

$11^2 - 2 = 121 - 2 = 119$

$15^2 - 2 = 225 - 2 = 223$

$16^2 - 2 = 256 - 2 = 254$

$14^2 - 2 = 196 - 2 = 194$

402 ను ఈ విధంగా రాయలేం.

10. ఎ) 11 బి)13 సి) 15 డి) 17 ఇ) 19

సమాధానం (సి)

15 మినహా మిగతావన్నీ ప్రధాన సంఖ్యలు.

నంబర్ క్లాసిఫికేషన్‌పై గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఎ) 43 బి) 53 సి) 63 డి) 73 ఇ) 83

సమాధానం (సి)

63 మినహా మిగతావన్నీ ప్రధాన సంఖ్యలు.

2. ఎ) 51 బి) 144 సి) 64 డి) 121 ఇ) 256

సమాధానం (ఎ)

51 మినహా మిగతావన్నీ కచ్చితమైన వర్గాలు.

3. ఎ) 6 బి) 12 సి) 18 డి) 9 ఇ) 7

సమాధానం (ఇ)

'7' మినహా మిగతావన్నీ సంయుక్త సంఖ్యలు. '7' మాత్రమే ప్రధాన సంఖ్య.

4. ఎ) 10 బి) 11 సి) 15 డి) 16

సమాధానం (బి)

'11' మినహా మిగతావన్నీ సంయుక్త సంఖ్యలు. '11' మాత్రమే ప్రధాన సంఖ్య.

5. ఎ) 21 బి) 69 సి) 81 డి) 83

సమాధానం (సి)

81 మాత్రమే కచ్చితమైన వర్గ సంఖ్య. మిగతావి కచ్చితమైన వర్గ సంఖ్యలు కావు.

6. ఎ) 9611 బి) 7324 సి) 2690 డి) 1754

సమాధానం (బి)

7324 మినహా మిగతా అన్ని సంఖ్యలలోని అంకెల మొత్తం 17కు సమానం అవుతుంది.

7. ఎ) 2345 బి) 3456 సి) 5467 డి) 5678

సమాధానం (సి)

5467 మినహా మిగతా సంఖ్యలలోని అంకెలన్నీ ఒక వరుసలో వచ్చాయి.

8. ఎ) 232 బి) 431 సి) 612 డి) 813

సమాధానం (డి)

813 మినహా మిగతా సంఖ్యలలోని అన్ని అంకెల లబ్ధం '12' కు సమానం.

9. ఎ) 49 బి) 63 సి) 77 డి) 81

సమాధానం (డి)

81 మినహా మిగతావన్నీ '7' చేత నిశ్శేషంగా భాగించబడతాయి.